## బీజేపీ నీచ రాజకీయాలను తిప్పికొట్టాలి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఏప్రిల్ 13 : బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నీచ రాజకీయాలు చేస్తుందని, వారి ఎత్తుగడలను తిప్పికొట్టి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. చిన్న చింతకుంట మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో దేవరకద్ర, కౌకుంట్ల, చింతకుంట మండలాల కార్యకర్తలు ఉన్నారు.

## డీకే అరుణను సొంత పార్టీ వారే నమ్మరు

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి



నవాబ్‌పేట : మాట్లాడుతున్నకా ంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లావం శీచంద్‌రెడ్డి

నవాబ్‌పేట, ఏప్రిల్ 13 : డీకే అరుణను ప్రజలు నమ్మడం అటుంచితే.. సొంత పార్టీ వారే నమ్మక ఇతర పార్టీలోకి వలసలు వెళ్తున్నారని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. కార్యకర్తల కృషితోనే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సాధ్యమైందని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే ఉత్సాహంతో పనిచేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంతోపాటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణపై సొంత పార్టీలోనే అసమ్మతి గళం వినిపిస్తోందని, ముఖ్య నాయకులంతా పార్టీని వీడుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ వంశీచంద్‌రెడ్డికి జడ్చర్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందిస్తామని చెప్పారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్‌అక్తర్ పాల్గొన్నారు.

### ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

నవాబ్‌పేట, ఏప్రిల్ 13 : ఆత్మరక్షణకు, శరీర దృఢత్వానికి కరాటే ఎంతో అవసరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సిద్దార్థ పాఠశాలలో షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు గ్రేడింగ్ బెల్టులు, సర్టిఫికెట్లు ఎమ్మెల్యే ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కరాటే ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఎస్సై అభిషేక్‌రెడ్డి, కరస్పాండెంట్ రూపావతి, మాస్టర్ ఇలియాస్ ఉన్నారు.

### ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి..

ఊట్కూర్, ఏప్రిల్ 13 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ మెజార్టీ సాధించి రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల మండల విస్తృత స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. బీజేపీ పదేండ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రజలకు ఏం ఒరగబెట్టిందో డీకే అరుణ చెప్పాలని డిమాండ్ చేశారు. చీఫ్ లిక్కర్ దందా వ్యాపారులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు

నవాబ్‌పేట, ఏప్రిల్ 13 : మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ రైస్‌మిల్ ఆవరణలో ఆదివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. మండలంలోని గురుకుంటలో ఎంపీ మన్నె ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికుడైన ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో రెండోసారి ఎంపీగా గెలిపించుకోవాలని కోరారు. సమావేశానికి ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చేలా కృషి చేయాలని పేర్కొన్నారు. సమావేశానికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తదితరులు హాజరవుతారన్నారు. సమావేశంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ శ్రీనయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు తాహేర్, నాయకులు నాగిరెడ్డి, రాంప్రసాద్, చెన్నయ్య, ప్రతాప్, గోపాల్‌గౌడ్, లక్ష్మయ్య, సత్యం పాల్గొన్నారు.

## బీపీ మండల్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న బీసీసేన నాయకులు

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 13 : బీసీ రిజర్వేషన్ల పోరాట యోధుడు బీపీ మండల్ వర్ధంతిని బీసీసేన ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పట్టణంలోని సిగ్నల్‌గడ్డ వద్ద బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ మాట్లాడారు. బీపీ మండల్ పోరాట ఫలితంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బాలరాజు, శేఖర్ యాదవ్, నిరంజన్, విజయ్‌కుమార్, నర్సింహులు, యాదయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

**WANTED**
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# జోరుగా ధాన్యం కొనుగోళ్లు



దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌కు పోటెత్తిన ధాన్యం

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో శనివారం ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగాయి. 48 క్వింటాళ్ల పెసళ్లు విక్రయానికి రాగా, క్వింటా గరిష్ఠంగా రూ.8,957, కనిష్ఠంగా రూ.8,629 ధర పలికాయి. 16క్వింటాళ్ల వేరుశనగ విక్రయానికి రాగా, క్వింటాకు రూ.5,905 ధర పలికింది. 105 క్వింటాళ్ల జొన్నలు విక్రయానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.4,816, కనిష్ఠంగా రూ.3,612, అలసందలు 15క్వింటాళ్లు రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.7,239, కనిష్ఠంగా రూ.4,712, హంస ధాన్యం 196 క్వింటాళ్లు రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ. 1,920, కనిష్ఠంగా రూ.1,640, సోనా ధాన్యం 2,319 క్వింటాళ్లు రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,589 కనిష్ఠంగా రూ.1,750, చింతపండు 131 క్వింటాళ్లు రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.6,429, కనిష్ఠంగా రూ.3 వేలు. చింతపండు బోటు 2క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ. 1,900, కనిష్ఠంగా రూ.1,700 ధర పలికినట్లు యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

### జడ్చర్లలో..

జడ్చర్ల, ఏప్రిల్ 13 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు శనివారం జోరుగాసాగాయి. వేరుశనగకు అత్యధికంగా క్వింటా రూ.7,071ధర పలికింది. 782క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.7,071 ధర రాగా, కనిష్ఠంగా రూ.4,589, మధ్యస్తంగా రూ.6,786, ఆముదాలు 290క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.5,801, కందులు 6క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.9,695, మొక్కజొన్న 1,950 క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.2,234, ఆర్ఎన్ఆర్ ధాన్యం 1,385 క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.2,529, క్వింటా చింతగింజలు అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.2,509, సన్‌ఫ్లవర్ 28క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.3,930, పెబ్బర్లు 4 క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.6,119, మినుములు 12 క్వింటాళ్లు రాగా, గరిష్ఠంగా రూ.8,830, 48క్వింటాళ్ల జొన్నలు అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.5,160, పత్తి 3క్వింటాళ్లు అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.6,995 ధర పలికింది.

### దేవరకద్రలో..

దేవరకద్ర, ఏప్రిల్ 13 : దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌కు శనివారం ధాన్యంతో పాటు, కందులను రైతులు తీసుకొచ్చారు. 5,944 క్వింటాళ్లు సోన ధాన్యం అమ్మకానికి రాగా, గరిష్ఠంగా రూ.2,563 ధర పలికింది. అలాగే మూడు క్వింటాళ్ల కందులు అమ్మకానికి రాగా, రూ.10,519 ధర వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## రూ.3.84లక్షల నగదు పట్టివేత

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 13 : పేట మండలం జిలాల్‌పూర్ చెక్‌పోస్టు వద్ద శనివారం ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో యాద్గిర్‌కు చెందిన వెంకటప్ప వద్ద రూ.92 వేలు, ఉజ్జెల్లికి చెందిన రాజు వద్ద రూ.1.50లక్షలు, యాద్గిర్ జిల్లా కేసరికి చెందిన హన్మంతు వద్ద రూ.1.42లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి రసీదులు చూపకపోవడంతో మొత్తం రూ.3,84,000 నగదును గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

మాగనూరు, ఏప్రిల్ 13 : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు హెచ్ఎం స్వప్న శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. చైర్‌పర్సన్‌గా వెంకటమ్మ, కన్వీనర్‌గా స్వప్న, సభ్యులుగా రుక్మిణి, శారద, రాధ, అనిత, సునీత, స్వాతి, నర్సమ్మ, సోని, లక్ష్మీ మహాదేవమ్మ తదితరులను ఎన్నుకున్నామని పేర్కొన్నారు.

## 28న ఆవాసీయ సాంస్కృతిక శిక్షణ

పాలమూరు, ఏప్రిల్ 13 : జిల్లా కేంద్రం సమీపంలోని అప్పన్నపల్లి కేశవరెడ్డి పాఠశాలలో ఈనెల 28న శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఆవాసీయ సాంస్కృతిక శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రాంతీయ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ ఆచార్య నరేంద్ర కాపరే శనివారం తెలిపారు. వివరాలకు 9493232191, 9676976781లను సంప్రదించాలన్నారు.

## జవాన్లకు ఘన నివాళి

ఊట్కూర్, ఏప్రిల్ 13 : జలియన్ వాలాబాగ్ ఘటనలో అమరులైన భారత జవాన్లకు చిన్నపొర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. నాటి దుర్ఘటనను విద్యార్థులు డిజిటల్ టీవీ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం జగన్నాథ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇదేనా?



డ్రైనేజీ లేక రోడ్డు పక్కన పారుతున్న మురుగు

దామరగిద్ద, ఏప్రిల్ 13 : మండల కేంద్రంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రోడ్డు వెడల్పులో భాగంగా నారాయణపేట నుంచి కానుకుర్తి వరకు నిధులు మంజూరు చేసి పనులను పూర్తి చేశారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించడానికి అప్పట్లో అధికారులు ఎస్టిమేట్ వేసి ఉన్నతాధికారులకు పంపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు అప్పటి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇంతలోనే ఎన్నికల షెడ్యూల్ రావడంతో నిధుల మంజూరీ ఆగిపోయింది. ఎన్నికల అనంతరం నూతన ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలలు కావస్తున్నా పనులు ప్రారంభంకాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. డ్రైనేజీలు లేక రోడ్డు పక్కన మురుగు పారుతుంది. వచ్చే వానకాలం లోపైనా డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులలు కోరారు. లేదంటే రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్డు పాడవడంతోపాటు రోగాలు ప్రబలే ప్రమాదముంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న ఎంఈవో వెంకటయ్య

మహ్మదాబాద్, ఏప్రిల్ 13 : పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూర్చాలని ఎంఈవో వెంకటయ్య అన్నారు. శనివారం ఉమ్మడి మహ్మదాబాద్, గండీడ్ మండలాలకు చెందిన హెచ్ఎం లు, విద్యాకమిటీ చైర్మన్లు, మహిళా సంఘాల సభ్యులకు అమ్మ ఆదర్శ కమిటీ సమావేశం ఎంపీడీవో దేవన్న అధ్యక్షతన గండీడ్ రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులైన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కులాయి కనెక్షన్లు తదితర వసతులను విద్యా సంవత్సరానికి సమకూర్చాలన్నారు. సమావేశంలో ప్రత్యేకాధికారి పాండునాయక్, సోషల్ వెల్ఫేర్ డీడీ ఛత్రూనాయక్, ఏపీఎం బాలకృష్ణ, సునీత, ఏఈలు ఎక్బాల్, మతీన్, ఎంఎన్‌వో సురేందర్‌రెడ్డి, హెచ్ఎంలు, విద్యాకమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ లింగయ్య



జడ్చర్లటౌన్ : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

నారాయణపేట, ఏప్రిల్ 13 : అగ్ని పట్ల అజాగ్రత్త పనికిరాదని డీఎస్పీ లింగయ్య అన్నారు. శనివారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్నిప్రమాదాలు జరుగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. చిన్న నిప్పురవ్వే కదాని అలక్ష్యం చేస్తే ఆస్తి, ప్రాణ నష్టాలను కలిగించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌వో మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### జడ్చర్లలో..

జడ్చర్ల టౌన్, ఏప్రిల్ 13 : అగ్ని ప్రమాదాలను నివారించి దేశసంపదను కాపాడుదామని అగ్నిమాపక శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా శనివారం జడ్చర్లలో వాల్‌పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి, ఎస్సై అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

మాగనూర్, ఏప్రిల్ 13 : మండలంలోని పెగడబండ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించినట్లు హెచ్ఎం నరేందర్ తెలిపారు. 4,5 తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారన్నారు. కలెక్టర్‌గా శ్రీముఖి, జిల్లా విద్యాధికారిగా రమ్య, మండల విద్యాధికారిగా తరుణ్, సర్పంచ్‌గా శ్రీహరితోపాటు ఉపాధ్యాయులుగా పలువురు వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## రెవెన్యూ కార్యాలయ భవనం అద్దె చెల్లించాలి

- 16 నెలలుగా ఒక్క పైసా అద్దె ఇవ్వలేదు
- రెండు రోజుల్లో చెల్లించకపోతే ఆఫీస్‌కు తాళం వేస్తా..
- భవనం యజమాని ప్రభాకర్‌రెడ్డి



కౌకుంట్ల రెవెన్యూ కార్యాలయం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 13 : పరిపాలన కోసం ప్రభుత్వం కొత్తగా మండలాలు, రెవెన్యూ డివిజన్‌లు, జిల్లాలు ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటైన మండలాలు ప్రభుత్వ భవనాలు ఉన్నచోట్ల అందులో కార్యాలయాలు ఏర్పాటు చేశారు. భవనాలు లేని వద్ద ప్రైవేట్ భవనాలను అద్దెకు తీసుకుని రెవెన్యూ పాలనను కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా కౌకుంట్లలో అద్దె భవనంలో 2022 నవంబర్ 30వ తేదీన అధికారులు, ప్రజాప్రతినిధులు కౌకుంట్ల మండల రెవెన్యూ కార్యాలయాన్ని ప్రారంభించారు. నెల నెలా అద్దె చెల్లించేందుకు గతంలో ఉన్న ఆర్డీవో అనిల్‌కుమార్, తాసీల్దార్ జ్యోతి ఇంటి యజమానికి అగ్రిమెంట్ చేశారు. కానీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా అద్దె చెల్లించలేదని, అద్దె బకాయి వారం రోజుల్లో చెల్లించకుంటే కార్యాలయానికి తాళం వేస్తానని హెచ్చరించినట్లు ప్రభాకర్ తెలిపారు. ఈ విషయంపై తాసీల్దార్ ఎల్లన్నను వివరణ కోరగా, అద్దె కోసం నెలకు రూ. 12వేల చొప్పున బిల్లు చేశామని త్వరలో ఆ నిధులు యజమాని ఖాతాలో జమ కానున్నట్లు పేర్కొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

## బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర, ఏప్రిల్ 13 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యకర్త బండ మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి వాసుదేవమ్మ మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు జేటి నర్సింహారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రాజు, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నాయకులు



సభకు తరలివెళ్తున్న బల్సుర్‌గొండ నాయకులు

మహ్మదాబాద్, ఏప్రిల్ 13 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చేవేళ్లలో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు బీఆర్ఎస్ శ్రేణులు బారీగా తరలివెళ్లాయి. గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ హాజరవుతున్న కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తులు ఉత్సాహంగా తరలివెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి



భూత్పూర్‌లో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

భూత్పూర్, ఏప్రిల్ 13 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీఈవో రవీందర్ కోరారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడితోపాటు గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలిని భాగస్వామ్యం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఎంపీడీవో ప్రభాకరాచారి, ఎంఈవో నాగయ్య, ఎంపీవో శ్రీదేవి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట, ఏప్రిల్ 13 : పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఈనెల 14(ఆదివారం) నుంచి పది రోజులపాటు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సురేశ్ కుమార్, రాజేంద్రలాహోటీ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 5:30 నుంచి 7గంటల వరకు, సాయంత్రం 6నుంచి 7:30గంటల వరకు ఈ శిక్షణ తరగతులు ఉంటాయని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9491167371, 9346352348 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పెన్షనర్ల భవనానికి స్థలం కేటాయించాలి

మక్తల్ టౌన్, ఏప్రిల్ 13 : వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లకు భవన నిర్మాణం కోసం ప్రభుత్వం 500గజాల స్థలాన్ని కేటాయించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు గోపాలం అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మక్తల్, కృష్ణ, మాగనూర్, నర్వ మండలాల పెన్షనర్ల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల్లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం 500 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన నాలుగు డీఆర్‌లను వెంటనే చెల్లించాలని, పీఆర్సీ ఫిట్మెంట్ 30శాతం అందించాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు భాస్కర్, నాగప్ప, సూర్యప్రకాశ్, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ ద్వారా భద్రాద్రి రాముడి అక్షింతలు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 13 : ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీరామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా భక్తులకు తలంబ్రాలను ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ ద్వారా అందచేయనున్నట్లు నారాయణపేట ఆర్టీసీ డీఎం లక్ష్మిసుధ, మక్తల్ బస్టాండ్ పాయింట్ ఇన్‌చార్జి ప్రభాకర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణోత్సవం సందర్భంగా వినియోగించే తలంబ్రాలను భక్తులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో నేరుగా ఇంటి వద్దకే అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన భక్తులు ఈనెల 16వ తేదీలోగా మక్తల్ బస్టాండ్ వద్ద రూ.150 చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 7382827884నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

ధన్వాడ, మార్చి 13 : సమాచార హక్కు చట్టం నియమ నిబంధనల గురించి మండల కేంద్రంలోని శ్రీసాయి సరస్వతీ విద్యామందిర్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ నారాయణ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సమాచార హక్కుచట్టం–2005 పరిచయం చేయాలన్నారు.

## నేడు అంబేద్కర్ జయంతి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 13 : జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్నట్లు జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి పాండు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి కలెక్టర్ రవినాయక్, అదనపు కలెక్టర్లు హాజరవుతున్నట్లు తెలిపారు.

## రేపు పీయూలో జాబ్ మేళా

పాలమూరు, ఏప్రిల్ 13 : హైదరాబాద్‌కు చెందిన దివిస్ ల్యాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీలో ఈనెల 15వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మేళాకు ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఎంఫార్మసీ, బీఫార్మ, బీఎస్సీ విద్యార్థులకు ట్రైనీ సూపర్‌వైజర్ పోస్టులకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.